నవమి వేడుకలకు ఏర్పాట్లు చేయాలి

మున్సిపల్ చైర్మన్ రామ్మోహన్‌రెడ్డి

పారిశుధ్య పనులను పరిశీలిస్తున్న మున్సిపల్ చైర్మన్ రామ్మోహన్‌రెడ్డి

మహబూబాబాద్, ఏప్రిల్ 15 : శ్రీరామ నవమి వేడుకలకు సర్వంసిద్ధం చేయాలని మున్సిపల్ చైర్మన్ పాల్వాయి రామ్మోహన్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. సోమవారం పట్టణంలోని రామాలయం, గాంధీ పార్కు సమీపంలోని డ్రైనేజీలను ఆయన అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ... శ్రీరామనవమి వేడుకలను జిల్లాలో ఘనంగా నిర్వహించేలా ఏర్పాట్లు చేయాలన్నారు. ఈనెల 17న ఆలయ అర్చకుల సూచన మేరకు కార్యక్రమాలు చేపట్టాలన్నారు. వేడుకలకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఏర్పాట్లు చేయాలని మున్సిపల్ అధికారులకు సూచించారు. కౌన్సిలర్ గోపిరత్నం, గంగాధర్ పాల్గొన్నారు.

గ్రూప్-1 పరీక్షకు ఏర్పాట్లు చేయాలి

కలెక్టర్ అద్వైత్‌కుమార్ సింగ్

గ్రూప్-1 పరీక్షల ఏర్పాట్లపై సమీక్షిస్తున్న కలెక్టర్ అద్వైత్‌కుమార్ సింగ్

మహబూబాబాద్, ఏప్రిల్ 15 : గ్రూప్-1 పరీక్షలు సజావుగా నిర్వహించడానికి అవసరమైన ఏర్పాట్లను చేయాలని కలెక్టర్ అద్వైత్‌కుమార్ సింగ్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లో అదనపు కలెక్టర్లు లెనిన్ వత్సవ్ టొప్పో, డేవిడ్‌తో కలిసి ఆయన గ్రూప్-1 పరీక్ష ఏర్పాట్లపై సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... శాఖల వారీగా గ్రూప్-1 పరీక్షలకు ఏర్పాట్లు చేయాలన్నారు. అన్ని మౌలిక సదుపాయాలు ఉన్న పరీక్ష కేంద్రాలను గుర్తించాలన్నారు. అధికారులు ప్రతి సెంటర్‌ను క్షుణ్ణంగా పరిశీలించాలన్నారు. ఫ్లయింగ్ స్క్వాడ్ తహసీల్దార్, లేదా సమాన క్యాడర్ ఉన్న సీనియర్ జిల్లా అధికారులను డిపార్ట్‌మెంటల్ అధికారులుగా నియమించేందుకు రెవెన్యూ అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. పరీక్ష కేంద్రాల పరిసరాల్లో 144 సెక్షన్ అమలు చేయాలన్నారు. పరీక్ష రోజున 3 కిలోమీటర్ల పరిధిలో ఉన్న అన్ని జిరాక్స్ సెంటర్‌లను మూసివేయించాలన్నారు. పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులకు బయోమెట్రిక్ హాజరుతో హాల్లోకి అనుమతించాలన్నారు. ఎలక్ట్రానిక్ గాడ్జెట్స్ తీసుకెళ్లకుండా పోలీసులు తనిఖీలు చేయాలన్నారు. ఆర్టీసీ అధికారులు రవాణా ఏర్పాట్లు చేయాలన్నారు. పరీక్షల సమయంలో నిరంతర విద్యుత్ సరఫరా ఉండేలాచర్యలు తీసుకోవాలని సూచించారు. వైద్యాధికారులు పరీక్షల సమయంలో అభ్యర్థులకు అత్యవసరమైన వైద్యసేవలు అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ జోగుల చెన్నయ్య, మహబూబాబాద్, తొర్రూరు ఆర్డీవోలు అలివేలు, నర్సింహారావు, సోషల్ వెల్ఫేర్ అధికారి శ్రీనివాస్, ఇంటర్మీయట్ అధికారి సత్యనారాయణ, ఆర్టీసీ డిపో మేనేజర్ శివప్రసాద్, డీఈవో.రామారావు, డీఎంహెచ్‌వో కళావతిబాయి, ఎమ్మార్వోలు, పోస్టల్ అధికారులు, ఎలక్ట్రిసిటీ అధికారులు, పరీక్షల విభాగం సూపరింటెండెంట్ పాల్గొన్నారు.

మృతదేహంపై పూలమాల వేస్తున్న ఎంపీ కవిత

మృతుడి కుటుంబానికి ఎంపీ పరామర్శ

కుటుంబ సభ్యులను ఓదారుస్తూ కన్నీరు పెట్టుకున్న కవిత

గూడూరు, ఏప్రిల్15 : మండల కేంద్రానికి చెందిన బీఆర్ఎస్ నాయకుడు బొంత రాములు కొడుకు వెంకటేశ్ ఆదివారం ఆత్మహత్యకు పాల్పడ్డాడు. విషయం తెలుసుకున్న పార్టీ జిల్లా అధ్యక్షురాలు, ఎంపీ మాలోత్ కవిత సోమవారం రాములు ఇంటికి వెళ్లి మృతదేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యుల పరిస్థితిని చూసి చలించి కన్నీరు పెట్టుకున్నారు. వెంకటేశ్ భార్య, తల్లిదండ్రులు, చిన్నారులు కవితతో తమ బాధను చెప్పుకుంటూ విలపించగా, వారిని ఓదార్చలేక కవిత కూడా కన్నీరు పెట్టుకున్నారు. పార్టీ అండగా ఉంటుందని అధైర్య పడొద్దని ఓదార్చారు. మాజీ ఎమ్మెల్యే శంకర్‌నాయక్ కూడా కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో నాయకులు సంపత్‌రావు, దేవేందర్, సురేందర్, కరాల్‌సింగ్, వేణుమాధవ్, వెంకన్న, రహీం, హైమద్, శ్రీనివాస్, అశోక్, రాములు, ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

చిన్నగూడూరులో తాగునీటి కరువు

- ఇబ్బందిపడుతున్న ప్రజలు
- ఖాళీ ఓడలను చూపి తాగునీటి సమస్యపై అధికారులను నిలదీస్తున్న మహిళ

తాగునీరు రావడంలేదని ఖాళీ ఓడలను అధికారులకు చూపుతున్న మహిళ

చిన్నగూడూరు, ఏప్రిల్ 15 : మండల కేంద్రంలో తాగునీటి సమస్య రోజురోజుకూ తీవ్రమవుతున్నది. అధికారులకు విన్నవించినా పట్టించుకోవడం లేదని పలు కాలనీల ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మండలకేంద్రంలోని ముదిరాజ్ కాలనీ, గొల్లబజార్ బస్టాండ్ ఏరియాల్లో తాగునీటి సరఫరా నిలిచిపోయి ఇబ్బంది పడుతున్నట్లు ఆయా కాలనీల ప్రజలు చెబుతున్నారు. బస్టాండ్ నుంచి తహసీల్ కార్యాలయం వరకు మెయిన్ బజార్‌లో వారానికి ఒక్క రోజు మాత్రమే నీటి సరఫరా చేస్తున్నారని, అవి కూడా కలుషితంగా వస్తున్నాయని ఆవేదన చెందుతున్నారు. నీళ్లు రాక ఇంటి ఆవరణలో సంపు ఎండిపోతున్నదని స్థానిక మహిళ కుసుమ పద్మతోపాటు మరికొందరు మండల ప్రత్యేకాధికారి వరలక్ష్మి, ఎంపీడీవో రామారావుకు సోమవారం చూపించారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి మండల కేంద్రంలో తాగునీటి కొరతను తీర్చాలని కోరుతున్నారు.

ఓటు హక్కును వినియోగించుకోవాలి

మహబూబాబాద్, ఏప్రిల్ 15: అర్హులందరూ ఓటు హక్కును వినియోగించుకోవాలని స్వీప్ ప్రోగ్రాం నోడల్ అధికారి జినుగు మరియన్న తెలిపారు. సోమవారం కలెక్టర్ ఆదేశాలతో పట్టణంలోని పలు ప్రాంతాల్లో మరియన్న ఆధ్వర్యంలో ఓటు నమోదు, ఓటు హక్కు ప్రాధాన్యత, ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా ఓటు హక్కు వినియోగించుకొనేలా సాంస్కృతిక కార్యక్రమాల ద్వారా ఓటర్లలో అవగాహన కల్పించారు. మున్సిపల్ కమిషనర్ నోముల రవీందర్‌యాదవ్, తహసీల్దార్ భగవాన్‌రెడ్డి, తెలంగాణ సాంస్కృతిక సారథి కళాబృందం సభ్యులు రవీందర్, వెంకన్న, శ్రీను పాల్గొన్నారు.

నర్సరీలపై శ్రద్ధ చూపాలి

చిన్నగూడూరు, ఏప్రిల్15: నర్సరీల నిర్వహణపై జీపీ సిబ్బంది ప్రత్యేక శ్రద్ధ వహించాలని మండల ప్రత్యేకాధికారి వరలక్ష్మి ఆదేశించారు. సోమవారం ఆమె చిన్నగూడూరు, జయ్యారం, మన్నెగూడెం గ్రామాల్లో నర్సరీలు, జీపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాలను సందర్శించి మాట్లాడారు. మొక్కలు ఎండకుండా నిరంతరం నీరు అందించాలని వనసేవకులకు సూచించారు. గ్రామాల్లో ఏర్పాటు చేసిన చలివేంద్రాలను కొనసాగించాలని, నిర్లక్ష్యం చేస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. గ్రామాల్లో ప్రతి రోజూ పారిశుధ్య పనులు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రామారావు, ఎంపీవో యాకయ్య, పంచాయతి సిబ్బంది పాల్గొన్నారు.

రైల్వే స్టేషన్‌లో తనిఖీలు

డోర్నకల్: పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో భాగంగా డోర్నకల్ రైల్వే స్టేషన్‌లో సోమవారం సీఐ ఉపేందర్‌రావు ఆర్‌పీఎఫ్ సిబ్బందితో కలిసి తనిఖీలు చేపట్టారు. ప్రయాణికులు బ్యాగులు, లగేజీలను పరిశీలించారు.. అనంతరం బుద్ధారం గేట్ వద్ద గంజామిషన్‌తో కొందరిని తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సై సంతోశ్‌రావు, కానిస్టేబుల్ జావీద్ తదితరులు పాల్గొన్నారు.

ఏస్ఏ-2 పరీక్షల పరిశీలన

డోర్నకల్, ఏప్రిల్ 15: ముల్కలపల్లి, మన్నెగూడెం ప్రభుత్వ పాఠశాలల్లో 6వ తరగతి నుంచి 9వ తరగతి వరకు జరుగుతున్న ఎస్ఏ-2 పరీక్షలను డీసీఈబీ సెక్రటరీ విజయసుశీల సోమవారం పరిశీలించారు. పరీక్షలు నిర్వహణను ఉపాధ్యాయులను అడిగి తెలుసుకొని వారికి సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం రుక్మాంధరావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న భిక్షపతి

రైతులకు రూ.2 లక్షల రుణమాఫీ చేయాలి

ఏఐకేఎంఎస్ రాష్ట్ర అధ్యక్షుడు మామిడాల బిక్షపతి

మహబూబాబాద్, ఏప్రిల్ 15 : కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీ మేరకు రూ.2లక్షల రుణమాఫీ చేయాలని ఏఐకేఎంఎస్ రాష్ట్ర అధ్యక్షుడు మామిడాల భిక్షపతి డిమాండ్ చేశారు. సోమవారం జిల్లా కేంద్రంలోని ఏఐకేఎంఎస్ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. దేశంలో కొనసాగుతున్న రైతు వ్యతిరేక విధానాల వల్ల సాగురంగం దెబ్బతింటున్నదన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి ఐదు నెలలు కావొస్తున్నా ఇచ్చిన హామీలను నెరవేర్చలేదన్నారు. ప్రభుత్వ సహాయ, సహకారాలు లేకుండా వ్యవసాయం ముందుకు సాగదని, కాంగ్రెస్ ప్రభుత్వం ఇది గుర్తుపెట్టుకొని రైతులకు రుణమాఫీ చేసి ఆదుకోవాలని కోరారు. పంట బోనస్‌తోపాటు రుణ ప్రణాళికను రూపొందించి అమలు చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు సత్యనారాయణ, యదళ్ల పల్లి సత్యం, సహాయ కార్యదర్శి గౌని ఐలయ్య, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు రాచర్ల బాలరాజు, బానోత్ ఊక్ల, బూర్క వెంకటయ్య, ఎం గిరి పాల్గొన్నారు.

పరిమితికి మించి వైద్యం చేయొద్దు

జిల్లా వైద్యాధికారి కళావతిబాయి

డీఎంహెచ్‌వో కళావతిబాయి

మహబూబాబాద్, ఏప్రిల్ 15 : పరిమితికి మించి ఆర్ఎంపీలు వైద్యం చేయొద్దని జిల్లా వైద్యాధికారి బీ కళావతిబాయి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. పట్టణాలు, గ్రామాల్లో ప్రథమ చికిత్స చేయాల్సిన ఆర్ఎంపీలు తమ స్థాయికి మించి వైద్యం చేస్తున్నట్లు ఫిర్యాదులు వస్తున్నాయన్నారు. మితిమీరిన వైద్యంతో కొంతమంది రోగులు తమ ప్రాణాలను కోల్పోతున్నారని పేర్కొన్నారు. ఆర్ఎంపీలు ప్రథమ చికిత్స మాత్రమే అందించి, మెరుగైన వైద్యం కోసం హైయర్ సెంటర్‌లకు రెఫర్ చేయాలని వివరించారు. ప్రథమ చికిత్స చేసే ఆర్ఎంపీలు, పీఎంపీలు డాక్టర్ అని బోర్డులు పెట్టుకుంటే చర్యలు తప్పవని హెచ్చరించారు. క్లీనిక్, హాస్పిటల్, నర్సింగ్ హోమ్, మెడికల్ సెంటర్ లేదా మరే ఇతర పేర్లతో బోర్డులను ఏర్పాటు చేయొద్దని స్పష్టం చేశారు. స్వయంగా రోగనిర్ధారణ చేసి మందులు పంపిణీ చేయొద్దని వివరించారు. నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

మతోన్మాద బీజేపీని ఓడించాలి

సీపీఎం కేంద్ర కమిటీ సభ్యుడు నాగయ్య

సమావేశంలో మాట్లాడుతున్న నాగయ్య

మహబూబాబాద్ రూరల్, ఏప్రిల్ 15 : పార్లమెంట్ ఎన్నికల్లో మతోన్మాద బీజేపీని ఓడించాలని సీపీఎం కేంద్ర కమిటీ సభ్యుడు జీ నాగయ్య అన్నారు. సోమవారం పట్టణంలోని పార్టీ కార్యాలయంలో కార్యకర్తలతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. బీజేపీ మూడోసారి అధికారంలోకి వస్తే దేశం తిరోగమనం వైపు వెళ్తుందన్నారు. వివిధ పార్టీల ఎంపీలను బెదిరిస్తూ ఈడీ, సీబీఐ దాడులతో లొంగ దీసుకుంటుందన్నారు. బీజేపీ విశ్వరూపాన్ని ప్రజలు చూశారని, మళ్లీ అధికారంలోకి వస్తే రాజ్యాంగాన్ని మార్చే ప్రయత్నం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో సాదుల శ్రీనివాస్, సూర్ణపు సోమయ్య, గునిగంటి రాజన్న, అల్వాల వీరయ్య, సీతరామ్ పాల్గొన్నారు.

యువత జ్ఞాన సమాజాన్ని నిర్మించాలి

నెల్లికుదురు, ఏప్రిల్ 15 : నేటి యువత అంబేద్కర్ జీవిత చరిత్రను స్ఫూర్తిగా తీసుకొని, విజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని ఎస్సై క్రాంతికిరణ్ అన్నారు. అంబేద్కర్ జయంతి ఉత్సవాల్లో భాగంగా స్థానిక పోలీస్ స్టేషన్‌లో సీనియర్ జర్నలిస్ట్, బొడ్డు అశోక్ ఆధ్వర్యంలో బత్తిని సాయి, రవళి, అన్వేశ్ సహకారంతో సోమవారం అంబేద్కర్ ఎవరు? ఆయన ఎం చేశారు? అనే పుస్తకాన్ని ఎస్సై చేతుల మీదుగా ఆవిష్కరించి, యువకులకు ఉచితంగా అందజేశారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ.. అంబేద్కర్ జీవితం ప్రతి ఒక్కరికీ ఆదర్శమన్నారు. చదువుతోనే ఏదైనా సాధించవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ నాగేల్లి శేఖర్, జర్నలిస్టులు హెచ్ మహేందర్, జీలుకర శ్రీధర్, చీకటి జగదీశ్‌గౌడ్, అంబేద్కర్ వాదులు దాసరి ప్రకాశ్, మంద అశోక్, తూళ్ల వెంకన్న, తూళ్ల వివేక్, మంద రమేశ్, బొడ్డు రమేశ్, గడ్డమీది వేణు కుమార్ తదితరులు పాల్గొన్నారు.

పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న ఎస్సై క్రాంతికిరణ్

ఆలయంలో జీర్ణోద్ధరణ పూజలు ప్రారంభం

హోమం నిర్వహిస్తున్న అర్చకులు

బయ్యారం, మార్చి 15: మండల కేంద్రంలోని కోదండరామచంద్రస్వామి ఆలయంలో మూడు రోజుల పాటు జరిగే జీర్ణోద్ధరణ, మహాకుంభాభిషేక పూజలు సోమవారం ప్రారంభమయ్యాయి. మండలంలోని పలు గ్రామాల ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఆలయాన్ని విద్యుత్ దీపాలు, పూలతో సర్వాంగ సుందరంగా అలకరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షుడు కృష్ణారెడ్డి, సభ్యులు కోల్లా వెంకటేశ్వర్లు, వేమిశెట్టి కోటేశ్వరావు, వైఎస్ రెడ్డి, పగడాల శ్రీను, కోల్లా బోస్, శ్రీనివాస్, నరేందర్, వెంకటేశ్వర్లు, సుమన్, మధు పాల్గొన్నారు.

అగ్నిప్రమాదాలను నివారించాలి

డోర్నకల్, ఏప్రిల్ 15 : అగ్నిప్రమాదాల నివారణకు తగిన జాగ్రత్తలు పాటించాలని ఎల్ఎఫ్ చంద్రమౌళి అన్నారు. అగ్నిమాపక వారోత్సవాల్లో భాగంగా సోమవారం డోర్నకల్ రైల్వే స్టేషన్ వద్ద నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ... వేసవిలో అగ్ని ప్రమాదాలు జరుకుండా ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. ప్రమాదం జరిగిన వెంటనే ఫైర్ స్టేషన్‌కు సమాచారం అందించాలన్నారు. అనంతరం కర పత్రాలు, వాల్ పోస్టర్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డీవోపీ శ్రీనివాస్, ఎఫ్ఎం మహేశ్, హెచ్‌జీ విశ్వనాథ్ పాల్గొన్నారు.

కరపత్రాన్ని ఆవిష్కరిస్తున్న ఫైర్‌స్టేషన్ సిబ్బంది

మార్కెట్‌కు పోటెత్తిన మక్కజొన్న

సుమారు 17వేల బస్తాల రాక

కేసముద్రం, ఏప్రిల్ 15 : కేసముద్రం వ్యవసాయ మార్కెట్ సోమవారం మక్కజొన్న రాశులతో నిండిపోయింది. యాసింగిలో సాగు చేసిన మక్కజొన్న పంట చేతికి రావడంతో రైతులు విక్రయానికి తీసుకొస్తున్నారు. ఐదు రోజుల సెలవుల తర్వాత మార్కెట్ ప్రారంభంకావడంతో రైతులు ఒక్క సారిగిగా మక్కజొన్నను విక్రయానికి తీసుకొచ్చారు. సుమారు 17వేల బస్తాల రాగా, క్వింటాలుకు గరిష్ఠంగా రూ.2,163, కనిష్ఠంగా రూ.1951 ధర పలికింది. రైతులు మార్కెట్ పరిస్థితులను గమనిస్తూ పంట ఉత్పత్తులను విక్రయానికి తీసుకురావాలని మార్కెట్ కార్యదర్శి అమరలింగేశ్వరరావు సూచించారు.

స్నేహితుడి కుటుంబానికి ఆర్థికసాయం

చిన్నగూడూరు, ఏప్రిల్ 15: మండల కేంద్రానికి చెందిన బీసు యాదగిరి భార్య జయసుధ ఇటీవల మృతి చెందారు. విషయం తెలుసుకున్న పదో తరగతి స్నేహితులు యాదగిరికి రూ.10వేల ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో కోల భిక్షం, శ్రీరాం సాంబయ్య, ఉపేందర్, మధు, ముస్తఫా, శివకుమార్, శ్రీపాల్, భరత్, వెంకన్న, దశరథం తదితరులు పాల్గొన్నారు.

శాలివాహన సంఘం అధ్యక్షుడిగా ఉపేందర్

మరిపెడ, ఏప్రిల్ 15: శాలివాహన సం ఘం మండల అధ్యక్షుడిగా మున్సిపల్ కేంద్రానికి చెందిన అల్వాల ఉపేందర్‌ను సోమవా రం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఆయన మాట్లాడుతూ.. మారుమూల ప్రాంతాల్లోని శాలివాహనుల అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు.

ఉపేందర్‌ను సన్మానిస్తున్న సంఘం సభ్యులు

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

ప్లాట్లు అమ్మబడును

★వరంగల్ ట్రైసిటికి హైవేలను ఆనుకొని ఉన్న మా వెంచర్లలో ప్లాట్లు తక్కువ ధరలలో అమ్మబడును. సంప్రదించవలసిన సెల్ నెంబర్. 9701396797.

NTW-323041

WANTED

★KFC Hiring P/F Time Jobs in Hyd. SSC Pass, 18 yrs Abv. M&F. 13k with Food & Accom. PF/ Medical/ Bonus/ Incentive. Ph: 9392526486, 9704449461, 8688442326.

NT-136

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

For Classified Ads
Please Contact...
9182777552
HANAMKONDA
9182777563
9182777618
WARANAGAL
9182777556
9182777557
JAYASHANKAR BHUPALPALLY
9182777559
MULUGU
9182777135
MAHABUBABAD
9182777554
JANGAON
9182777565

వడదెబ్బతో ఇద్దరు మృతి

కృష్ణమూర్తి (ఫైల్)

దంతాలపల్లి/ గార్ల, ఏప్రిల్ 15: వడదెబ్బతో వేర్వేరు చోట్ల ఇద్దరు మృతి చెందారు. దంతాలపల్లిలో రైతు కృష్ణమూర్తి, గార్లలో శతాధిక వృద్ధుడు మృతి చెందారు. స్థానికుల కథనం ప్రకారం.. దంతాలపల్లికి చెందిన కన్నెబోయిన కృష్ణమూర్తి (58) రోజు మాదిరిగానే మేకలను తీసుకొని బొడ్లాడ స్టేజీ సమీపంలోని వ్యవసాయ భూముల్లోకి వెళ్లాడు. ఈ క్రమంలో ఎండ దెబ్బతో తీవ్ర అస్వస్థతకు గురై కిందపడిపోయాడు. సాయంత్రం మేకలు ఇంటికి వచ్చినా కృష్ణమూర్తి రాకపోవడంతో కుటుంబ సభ్యులు వెతకగా వడదెబ్బతో మృతి చెంది కనిపించాడు. కృష్ణమూర్తికి భార్య, కొడుకు, ముగ్గురు కుమార్తెలు ఉన్నారు.

గార్లలో శతాధిక వృద్ధుడు..

గోపయ్య (ఫైల్)

మండలంలోని బుద్ధారం గ్రామానికి చెందిన శతాధిక వృద్ధుడు వడదెబ్బతో సోమవారం మృతి చెందాడు. కుటుంబ సభ్యుల కథనం ప్రకారం.. బుద్ధారం గ్రామానికి చెందిన దొడ్డ గోపయ్య (108) ఎండ తీవ్రకు తట్టుకోలేక తీవ్ర అస్వస్థతకు గురై మృతి చెందాడు. గోపయ్యకు ఆరుగురు కూతుళ్లు, ఇద్దరు కొడుకులు ఉన్నారు. అతడికి సుమారుగా 80 మంది కుటుంబ సభ్యులు ఉన్నట్లు మృతుడి భార్య లింగమ్మ తెలిపారు.

కుక్కల దాడిలో చిన్నారికి గాయాలు

బయ్యారం, మార్చి 15: కుక్కల దాడిలో మూడేళ్ల చిన్నారికి గాయాలైన ఘటన సోమవారం మండల కేంద్రంలో జరిగింది. మండలంలోని బచ్చలిబజార్‌కు చెందిన పర్శక అశోక్ చిన్న కూతురు గగన ఇంటి వద్ద ఆడుకుంటుండగా, కుక్కల మంద దాడి చేయడంతో తీవ్ర గాయాలయ్యాయి. కుటుంబ సభ్యులు వెంటనే బయ్యారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించారు. మెరుగైన వైద్య కోసం అక్కడి నుంచి మహబూబాబాద్ ఏరియా వైద్యశాలకు తరలించారు.

సీతారామచంద్రస్వామి కల్యాణ తలంబ్రాలు పంపిణీ

గార్ల, ఏప్రిల్ 15: శ్రీ రామదండు 108 కమిటీ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని వర్తక సంఘం భవనంలో సోమవారం సీతారామచంద్ర స్వామి కల్యాణ తలంబ్రాలు పంపిణీ చేశారు. సీతంపేట, వెంకన్నగూడెం, నగరం, కొత్త పోచారం, పాత పోచారం, గోపాలపురం, రాంపురం, కిష్టాపురం గ్రామాల్లో రామనవమి కమిటీ సభ్యులకు అందజేశారు. కార్యక్రమంలో కమల్‌కుమార్, అగర్వాల్, రాకేశ్, శ్రీనివాస్, సత్యనారాయణ, రమేశ్, వెంకట్ పాల్గొన్నారు.

తలంబ్రాలను పంపిణీ చేస్తున్న కమిటీ సభ్యులు

సీతారాములకు ప్రాణ ప్రతిష్ఠ, హోమం

నర్సింహులపేట, ఏప్రిల్ 15: మండల కేంద్రంలోని యోగానంద లక్ష్మీనరసింహస్వామి దేవస్థానంలో సీతారాముల విగ్రహాలను ప్రతిష్ఠించేందుకు అర్చకులు శ్రీనివాసాచార్యులు, రామాచార్యుల ఆధ్వర్యంలో సోమవారం ప్రాణ ప్రతిష్ఠ, హోమం నిర్వహించారు. బొల్లం రమేశ్, చౌదరపు శ్రీనివాస్, సోమేశ్వర్, అల్వల నవీన్ రూ.లక్షతో విగ్రహాలను అందజేయగా, ఊరేగింపుగా దేవాలయం వద్దకు తీసుకెళ్లారు. అదేవిధంగా 17న సీతారాముల కల్యాణ మహోత్సవం కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.

లక్ష్మీనర్సింహస్వామి ఆలయంలో హోమం నిర్వహిస్తున్న అర్చకులు

కార్గో సేవలను వినియోగించుకోవాలి

దంతాలపల్లి, ఏప్రిల్ 15 : కార్గో సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తొర్రూరు ఆర్టీసీ డిపో మేనేజర్ పద్మావతి సూచించారు. సోమవారం దంతాలపల్లి మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం ఎదురుగా బిర్యానీ సెంటర్ వద్ద తొర్రూరు ఆర్టీసీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్గో సెంటర్‌ను ఆమె ప్రారంభించి మాట్లాడారు. ప్రజలు తమ సామగ్రిని ఇతర ప్రాంతాలకు పంపించేందుకు ఆర్టీసీ ప్రత్యేకంగా కార్గో సేవలను ప్రారంభించిందన్నారు. ఈ కార్యక్రమంలో కార్గో ఇన్‌చార్జి చైతన్యకుమార్, సెంటర్ నిర్వాహకుడు నరేశ్ తదితరులు పాల్గొన్నారు.

కార్గో సేవలను ప్రారంభిస్తున్న ఆర్టీసీ డీఎం పద్మావతి

ముగ్గురికి మెమోలు జారీ

దంతాలపల్లి, ఏప్రిల్ 15 : నాచుతో ఉన్న సెలైన్ బాటిల్ ఇచ్చిన ఘటనలో ముగ్గురికి మెమోలు జారీ చేసినట్లు జిల్లా వైద్యాధికారి కళావతిబాయి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. దంతాలపల్లి ప్రభుత్వ వైద్యశాలకు వైద్యం కోసం వచ్చిన గర్భిణికి నాచు ఉన్న సెలైన్ (ఆర్ఎల్) బాటిల్ అందించిన ఘటనపై అధికారులు విచారణ చేపట్టారు. విధుల్లో నిర్లక్ష్యంగా వ్యవహరించిన డాక్టర్ చైతన్య, స్టాఫ్ నర్సు కవిత, ఫార్మాసిస్ట్ రవీందర్‌కు మెమోలు జారీ చేశారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకుంటామని జిల్లా వైద్యాధికారి తెలిపారు.

గంజాయికి బానిస కావొద్దు

గార్ల, ఏప్రిల్ 15: యువత గంజాయికి బానిస కావొద్దని ఎస్సై జీనత్‌కుమార్ అన్నారు. డీఎస్పీ ఆదేశాల మేరకు సోమవారం గార్లలోని బస్తాండ్, రైల్వే స్టేషన్ వద్ద తిరుగుతన్న యువతకు గంజాయి టెస్టు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ.. తెలంగాణ స్టేట్ నార్కోటిక్స్ వారు పోలీసు స్టేషన్‌కు గంజా డిటెక్షన్ కిట్టు అందజేశారని, దానితో గంజాయి తీసుకున్న వ్యక్తులను గుర్తిస్తున్నట్లు చెప్పారు.

అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా మెరుగైన ఫలితాలు

మరిపెడ, ఏప్రిల్ 15 : అంగన్‌వాడీ కేంద్రాల్లో చిన్నారులకు పోషక విలువలతో కూడిన ఆహారం ఇవ్వడంతోపాటు ప్రాథమిక అక్షరజ్ఞానం ఏర్పడుతున్నదని మరిపెడ సీ డీపీవో శిరీష అన్నారు. సోమవారం మున్సిపల్ కేంద్రంలోని అంగన్‌వాడీ కేంద్రంలో నిర్వహించిన గ్రాడ్యుయేషన్ డేలో ఆమె పాల్గొని మాట్లాడారు. ప్రతి విద్యార్థిలోని నైపుణ్యాన్ని గుర్తించి ప్రోత్సహించడమే లక్ష్యంగా అంగన్‌వాడీ సెంటర్లు పని చేస్తున్నట్లు తెలిపారు. కే రేణుక, రాంబాయి, పద్మ, రేణుక, ఉమ, లక్ష్మి, శ్రీలత, రజిత పాల్గొన్నారు.

సీనియర్ సిటిజన్‌లో ఖాజామియాకు కాస్య పతకం

ఖాజామియాను సన్మానిస్తున్న అదనపు కలెక్టర్ డేవిడ్

నర్సింహులపేట, ఏప్రిల్ 15 : జాతీయస్థాయి సీనియర్